విశాలాంధ్ర → విశాఖపట్నం → అనకాపల్లి → అల్లూరి సీతారామరాజు

విశాఖ ఉక్కు రక్షణకు పోరాటాలే శరణ్యం : సీపీఐ, సీపీఎం

విశాలాంధ్ర - విశాఖ : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలకు పిలుపు ఇచ్చిన సందర్భంగా ఎంవీపీ పోలీస్ స్టేషన్ సిబ్బంది అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో హెచ్.బి. కాలనీ భానునగర్ లో నివాసం ఉంటున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, విశాఖ జిల్లా కార్మిక, ప్రజా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ పడాల రమణను అరెస్టు చేశారు. అదే ప్రాంతాల నివాసం ఉంటున్న ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి జి.వామనమూర్తి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పడాల గోవింద్‌లను కూడా అరెస్టు చేసి ఎంవీపీ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ కార్యకర్తలు ఎంవీపీ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు.

మధురవాడ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాల ఐక్య వేదిక సిపిఐ సిపిఎం ఇతర వామపక్ష పార్టీలు నిర్ణయం మేరకు విశాఖపట్నం లో రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు మే 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన రాస్తారోకోలకు 10 వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించి, ప్రత్యక్షంగా పాల్గొనాలని నిర్ణయించాయి. ఈ దసలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజుని ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. తగరపువలస, మధురవాడ సిపిఐ, సిపిఎం నాయకులు అల్లు బాబురావు, ఆర్ ఎస్ఎన్.మూర్తి, వి.సత్యన్నారాయణ, డి.అప్పల రాజు తదితరులను అరెస్ట్ చేసి భీమిలి, పిఎం పాలెం పోలీస్ స్టేషన్‌లలో ఉంచారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ గడిచిన 810 రోజులుగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభు త్వం రంగంలోనే కొనసాగించాలని నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఎలాగైనా అమ్మేస్తాం అని నిసిగ్గుగా వ్యవహరించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు.

పెదగంట్యాడ : బీజేపీ ప్రభుత్వం ఉక్కు కర్మాగారం ప్రభుత్వరంగంలో కొనసాగిస్తామని ప్రకటన చేయకపోవడంతో సీపీఐ, సీపీఎం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు పెదగంట్యాడ గాజువాక జంక్షన్ లో రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వామపక్ష పార్టీల నాయకులు సిహెచ్ నరసింగరావు, కె.సత్యనారాయణ, మంత్రి రాజశేఖర్, వై.మస్తానప్ప, ఎం.రాంబాబు, యేల్లేటి శ్రీనివాసరావులు మాట్లాడుతు స్టీలుప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగుతోంది అని ప్రకటన ఇచ్చే వరకు పోరాటాలు కొనసాగుతాయని,26 వేల ఎకరాలు భూమి,32 మంది అమరుల ప్రాణత్యాగం, 54 గ్రామాల ప్రజలు నిర్వాసితులగా త్యాగలతో నిర్మించుకున్న ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటు పరం కానివ్వమని, రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లోనూ, పట్టణాల్లోనూ విశాఖ ఉక్కు ఆంధ్రులహక్కు నినాదంతో పోరాట ఉద్యమాల్లో పాల్గొన్న కార్యకర్తలుకు, ఉక్కు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

గాజువాక : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లో నే కొనసాగించాలని రాష్ట్ర జె.ఎ.సి పిలుపు మేరకు బుధవారం ఉదయం వామ పక్ష పార్టీల తో పాటు టిడిపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాత గాజువాక కూడలి లో రాస్తా రోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో తో మూడు కిలోమీటర్లు ట్రాఫిక్ స్తంభించింది. దీంతో వాహనాలు ఎక్కడి కక్కడే నిలిచి పోయాయి. ఆందోళనలో పాల్గొన్న ఉద్యమ కారులు మోదీ డౌన్ డౌన్, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లో నే కొనసాగించాలని, కార్మిక వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ నినాదాలు చేసారు .టి.డి.పి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ఉక్కు కర్మాగారాన్ని కాపాడు కొగలమని అన్నారు. సి.ఐ.టి.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడు కోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. మోదీ విధానాలు అప్రజాస్వామికమని, ఈ ఉద్యమం లో ప్రజలంతా భాగస్వాములు కావాలని అన్నారు . ఐ .ఎన్. టి.యూ సి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ హక్కు కేంద్రానికి లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పాటైన కర్మాగారాన్ని కాపాడు కుంటామ నీ అన్నారు. వై.ఎస్.ఆర్ టి.యూ.సి నాయకులు వై. మస్తానప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని ఉపసంహరించు కావాలని అన్నారు. సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా ,కార్మిక వ్యతరేక విధానాలను ఉద్యమాల ద్వారా అడ్డు కుంటా మని అన్నారు.రాస్తా రోకో నిర్వ హిస్తున్న ఉద్యమ కారుల ను పోలీసులు అరెస్ట్ చేసి గాజువాక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఆందోళన లో సిపిఐ నాయకులు జే.రామకృష్ణ, ఎల్లేటి శ్రీనివాస్, జి ఆనంద్, అప్పారి విష్ణు మూర్తి పాల్గొన్నారు. అరెస్ట్ అయిన వారిలో వామ పక్ష పార్టీల నేతలు సి.హెచ్ నర్సింగరావు, కసి రెడ్డి సత్యనారాయణ, ఎం.రాంబాబు, కె.అచ్యుత రావు, సోమేష్, మహిళా నేతలు కె.వనజాక్షి , పిల్లా సూర్య పద్మ , వై.సిపి నాయకులు వై. మస్టానప్ప తో పాటు మరో పదిమంది ఉన్నారు .

కె.కోటపాడు : స్థానిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరుణకు వ్యతిరేకంగా బుధవారం రాస్తారోకో కార్యక్రమాలు చేయడం జరిగింది. కే.కోటపాడు ఏపీ రైతు సంఘం, సిపిఐ పార్టీలు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని నినాదాలు చేసారు. సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేముడు బాబు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దక్షిణ కొరియా పోస్కో కంపెనీకి, ఆదానికి కట్టబెట్ట దానికి మూడు లక్షల కోట్ల విలువైన వైజాగ్ స్టీల్ ప్లాంటును 30000 కోట్లకు అమ్మదానికి పూనుకుంటున్నది అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 52,000 కోట్ల రూపాయలు డివిజన్ రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. కేంద్ర పార్లమెంట్లో వామపక్షాలు విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మటానికి వ్యతిరేకంగా పోరాడు తున్నాయని, మన రాష్ట్రంలో బిజెపి మినహా మిగతా పార్టీలు అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నా, పోరాటాలకు సిద్ధపడలేదని విమర్శించారు. అందువల్ల ప్రజలందరూ పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో కే. కోట పాడు మండల ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు, గండి నాయనబాబు, వనము సూర్యనారాయన, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకులు చేయాలని ఏఐటియుసి పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా అనకాపల్లి జిల్లా ప్రధాన కేంద్రంలో నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద బుధవారం జరిగిన రాస్తారోకోలో వామపక్ష పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు బల వంతంగా ఈడ్చి కెళ్ళి పోలీస్ స్టేషన్ తరలించి ఆపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ, జిల్లా కన్వీనర్ వైస్ భద్రం మాట్లాడుతూ. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడు కోవల్సిన ఆవశ్యకత ఎంతన్నా ఉందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ను బీజేపీ ప్రభు త్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో, అదానీకి అప్పగించాలన్న కుట్రను వివరించారు. ఆంధ్రుల పోరాట పటిమకు, ఆత్మ గౌరవానికి సజీవ సాక్ష్య మైన విశాఖ స్టీల్ ప్లాంట్ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటుపరం కానీయకుండా 100 శాతం సామర్థ్యంతో ప్లాంటు కొనసాగేలా పోరాటం చేయాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్క ఆంధ్రుడిపైనా ఉందన్న విషయాన్ని వారు ప్రజలకు వివరించారు. ఏఐటీయూసీ, సిఐటియు, ఏఐ ఎఫ్.టియు ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకోకు మద్దతుగా కాంగ్రెస్, సిపిఎం, ఆమ్ ఆద్మీ, బి ఎస్. పి, సీపీఐ యం ఎల్ (లి బరేషన్) పార్టీలు పాల్గొన్నారు. కాగా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్య దర్శి కోటేశ్వరరావు, ఏఐఎఫ్‌టియు నాయకులు కోన మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యర్ గంగాధర్, సిపిఎం పార్టీ నాయకులు గంట శ్రీరామ్, సిపిఎం లిబరేషన్ పిఎస్ అజయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కోణతాల. హరినాథ్ బాబు, బీఎస్పీ పార్టీ నాయకులు సూది కొండ మాణిక్యాలరావు, సిపిఎం నాయకులు బాలకృష్ణ, ఏఐటీయూసీ నాయ కులు శ్రీరామ దాసు. అబ్బులు, కె.వి రమణ, చిన్ని, సీపీఐ నాయకులు తాకాశి. వెంకటేశ్వర్లు, కోరిబిల్లి. శంకర్, మునగ పాక సత్తిబాబు, వియ్యపు రాజు, సిపిఎం నాయకులు శంకర్, శ్రీనివాస్ రావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనువాస్, లక్కరాజు రామారావు తో పాటు వివిధ కార్మికసంఘాలు, అఖిల పక్షపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కొమ్మాది : రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ, సీపీఎం పార్టీలు స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర బీజేపీ,మోడీ ప్రభుత్వం నుండి కాపాడు కోవడం కోసం బుధవారం జాతీయ రహదారుల పై రాస్తా రోకో కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి.ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వస్తున్నారని,కాబట్టి ఈ కార్యక్రమం చేయకుండా పిఎం పాలెం పోలీసులు అర్ధ రాత్రి నుండి సీపీఎం, సీపీఐ నాయకులను అరెస్టులు చేయించారు. సీపీఎం సీపఐ జోన్ కమిటీ కార్యదర్శులు డి.అప్పలరాజు, వి.సత్యనారాయణ, పి రాజు కుమార్‌ను అదుపు లోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తలు విలేఖర్లతో మాట్లాడుతూ వై ఎస్ ఆర్ ప్రభుత్వాని కి విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడు కోవడం కోసం చిత్త శుద్ధితో ఉన్నారా లేరా అని ప్రశ్నించారు.వుంటే ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. బీజేపీ, మోడీ మెప్పు పొందడం కోసం జాతి సొత్తును అమ్మకానికి సహకరిస్తే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని వచ్చు ఎన్నికలలో తగిన బుద్ది చెపుతారని హెచ్చరించారు.

విశాఖ : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం మద్దిలపాలెం కూడలిలో రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఐ, సీపీఎం, వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు దొరికిన వారిని దొరికినట్లు వ్యాన్లలో ఎత్తి పడేసి, అరెస్టులు చేశారు. మహిళలని కూడా చూడకుండా వ్యవహరించారు. అందరినీ ఎంవీపీ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గనాయుడు, సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, ఏఐటీయూసీ నాయకుడు పడాల రమణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై కొండయ్య, సిపిఐ జిల్లా నాయకులు మన్మధరావు, సిపిఎం జిల్లా నాయకులు వి.కృష్ణారావు, పి పైడి రాజు, వి.నరేంద్రకుమార్, సిఐటీయు నాయకులు పి.మణి, బి.జగన్, పి.వెంకటరావు, ఆర్.లక్ష్మణ మూర్తి, కె.పెంటారావులతో సహా 25 మందిని అరెస్టు చేసారు.

పెందుర్తి : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాల ఐక్యవేదిక సిపిఐ, సిపిఎం ఇతర వామపక్ష పార్టీలు జీవీఎంసీ 94వ వార్డు వేపగుంటలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినదించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస రావు, సీపీఎం డివిజన్ సెక్రెటరీ బి. రమణి మాట్లాడుతూ గడిచిన 810 రోజులుగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలని నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నా బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఎలాగైనా అమ్మేస్తాం అని నిసిగ్గుగా వ్యవహరించడం దారుణమని మండి పడ్డారు. రాష్ట్రానికి కేంద్రం ఇంత అన్యాయం చేస్తున్నా ఏమి అనలేని, మాట్లాడలేని స్థితిలో రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని ఎద్దేవాచేసారు. ఆందోళన చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టులు చెయ్యడం ద్వారా విశాఖ ఉక్కు అమ్ముకోండి, ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టుకోండి అని పరోక్షంగా చెపుతున్నారా అని వారు ప్రశ్నించారు. అరెస్టులు కమ్యూనిస్టులకు కొత్తకాదని తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన వారందరిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. కేవలం తన కేసులు నుండి బయట పడడం కోసమే జగన్ బిజేపీకి దాసోహ మయ్యారని ఆరోపించారు. విశాఖ ఉక్కును ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలని, స్వంత ఘనులు కేటాయించాలని, వర్కింగ్ కేపిటల్ ఇచ్చి ఉక్కును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబు, సభ్యులు నారాయణరావు, రామారావు, అరుణ, సీపీఎం జోన్ నాయకులు అప్పల నాయుడు, రజినీ వామపక్ష శ్రేణులు పాల్గొన్నారు.

గాజువాక సిటీ : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని రాష్ట్ర జె. ఎ. సి పిలుపు మేరకు బుధవారం ఉదయం వామపక్ష పార్టీల తో పాటు టిడిపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాత గాజువాక కూడలిలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో తో మూడు కిలోమీటర్లు ట్రాఫిక్ స్తంభించింది . దీంతో వాహనాలు ఎక్కడి కక్కడే నిలిచి పోయాయి . ఆందోళనలో పాల్గొన్న ఉద్యమ కారులు మోదీ డౌన్ డౌన్, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లో నే కొనసాగించాలని , కార్మిక వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ నినాదాలు చేసారు. జె.ఏ. సి చేపట్టిన ఆందోళనలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రజల సంపద అనీ, ఈ సంపదను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని అన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలు, నిర్వాసితుల. భూముల తో ఏర్పాటైన ఉక్కు కర్మాగారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం కానివ్వ మన్నారు. టి.డి.పి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ఉక్కు కర్మాగారాన్ని కాపాడు కొగలమని అన్నారు. సి. ఐ.టి.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడు కోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. మోదీ విధానాలు అప్రజాస్వామికమని, ఈ ఉద్యమం లో ప్రజలంతా భాగస్వాములు కావాలని అన్నారు . ఐ .ఎన్.టి.యూసి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ హక్కు కేంద్రానికి లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పాటైన కర్మాగారాన్ని కాపాడు కుంటామ నీ అన్నారు. వై.ఎస్.ఆర్ టి.యూ.సి నాయకులు వై. మస్తానప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని ఉపసంహరించు కావాలని అన్నారు. సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా ,కార్మిక వ్యతరేక విధానాలను ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని అన్నారు. రాస్తా రోకో నిర్వ హిస్తున్న ఉద్యమ కారుల ను పోలీసులు అరెస్ట్ చేసి గాజువాక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో వామపక్ష పార్టీల నేతలు సి.హెచ్ నర్సింగరావు, కసిరెడ్డి సత్యనారాయణ, ఎం.రాంబాబు, కె.అచ్యుత రావు, సోమేష్, మహిళా నేతలు కె.వనజాక్షి, పిల్లా సూర్య పద్మ, వై.సిపి నాయకులు వై. మస్టానప్ప తో పాటు మరో పదిమంది ఉన్నారు. ఈ కార్య క్రమంలో రామకృష్ణ ఏలేటి శ్రీనివాస్ ఆనంద అప్పారి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉద్యమం 811 రోజులు పూర్తి అవుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గమైన చర్యలు మానుకోవాలి వామపక్ష పార్టీలు డిమాండ్ నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపు మేరకు నిరసన రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు మాకిరెడ్డి రామునాయుడు, డి.సత్తిబాబు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజా సంక్షేమ పాలన చేయకుండా, ప్రభుత్వ ఆస్తులను అమ్మడానికి లక్ష్యంగా పెట్టుకోవడం, ఇటువంటి దుర్మార్గమైన ఆలోచన చేయడంలో మొదటి స్థానంలో ఉంది. ఈ దేశానికి స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి ఎన్నడూ చేయలేని ప్రజా పరిపాలన సాగుతుందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చూపులేని కబోదులలా, జాలి,దయ లేని దుర్మార్గుల్లలా, విశాఖ స్టీల్ ప్లాంట్ ఎన్నో ఉద్యమాలుతో,32 మంది ప్రాణాలు అర్పించి ఎంతో పేరుగాంచిన విశాఖకు విశాఖ హుక్కు-ఆంధ్రుల హక్కు గా సాధించుకున్న స్టీల్ పరిశ్రమను ఎందుక ముతున్నారు? ఇటువంటి పరిశ్రమలను దేశవ్యాప్తంగా ఎన్నెన్నో ప్రభుత్వ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగులను కాపాడవలసింది పోయి డబ్బున్నవాడే పెత్తందారుడు అనే రీతిలో అదాని, అంబానీలకు, ప్రైవేటు వ్యక్తులకు ఇటువంటి పరిశ్రమలను అమ్మడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజలంతా నిలదీసిన సిగ్గు లేకుండా కుర్చీలో కూర్చోవడం అనేది మనసు ఎలా వస్తుంది మీకు అని ప్రశ్నించారు. మీరు చేస్తున్న దుర్మార్గమైన పనికి విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం. మీ ప్రభుత్వంలో వామపక్ష పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు, కార్మికులు, విద్యార్థులు, యువజనలు ఎంతోమంది స్టీల్ ప్లాంట్ ను తాకట్టు పెట్టడం, అమ్మడం గాని ఆపాలని నాటి నుండి నేటి వరకు 811 రోజులు గడుస్తున్న ప్రజానీకం అంతా స్టీల్ ప్లాంట్ పరిశ్రమను కాపాడాలని, మరిన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటుచేసి ప్రజల ఆశీస్సులు పొందాలని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు జి.గురు బాబు, కె.ప్రసన్న, శివలంక కొండలరావు, మేకా సత్యనారాయణ, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండల కేంద్రమైన రాంబిల్లి ప్రధాన కూడలిలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయద్దంటూ వామపక్ష పార్టీలు,కార్మిక సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం నాడు సిపిఎం, సీఐటీయూ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కే తల మానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను బీజేపీ ప్రభుత్వం అధానికో,ఫాస్కో కంపెనీ వారికో కట్ట బెట్టాలని చూస్తుందని మండిపడ్డారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ గాజువాక ప్రాంతానికి అత్యధికంగా తలసరి ఆదాయం కల్పించిన స్టీల్ ప్లాంట్ ను దేశభక్తి ముసుగులో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనుకునే బీజేపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు, కార్మిక వర్గాలు ముక్తకంఠంతో ఎదుర్కొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సి. హెచ్. పవన్ కుమార్, కె.నూకరత్నం, వై.రాము, సీఐటీ యూ నాయకులు అప్పలరాజు, సత్తియ్య, బంగార్రాజు, ఎన్.నారాయణరావు పాల్గొన్నారు.

నేడు రెండవ విడత చందన సమర్పణ

విశాలాంధ్ర - సింహచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారికి నేడు రెండవ విడత చందన సమర్పణ జరుతుంది. అలనాడు దుగ్గన బోయెడు స్వామి గాయానికి పూసిన గంధంలో వాడిన సుగంధ ద్రవ్యాలను, వన మూలికలను నేటికీ కలపడం విశేషం. ఒక్కో విడతకు మూడు మణుగులు అంటే 125 కేజీల చందన సమర్పణ జరుగుతుంది. తొలి విడతగా అక్షరతృతియ నాడు (నిజరూపదర్శనం రోజు), రెండవ విడత వైశాఖ, మూడవ విడత జ్యేష్ఠ, నాలుగవ విడతగా ఆషాఢ పౌర్ణములతో కలుపుకొని నాలుగు విడతలుగా 12 మణుగుల గంధాన్ని (500 కేజీలు) స్వామిపై పూతగా వేయటం జరుగుతుంది. రానున్న వైశాఖ పౌర్ణమి సందర్భంగా సింహాద్రినాధునికి రెండవసారి స్వామివారికి చందన సమర్పణ కావలసిన చందనం సిద్ధం అయ్యింది. సిద్ధం అయిన చందనంను బండాగారంలో భద్రపరచటం జరిగిందని ఏఈఓ వై.శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు జి.శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు టి.పి రాజగోపాల్ పేర్కొన్నారు.

ఆరిలోవలో రౌడీ షీటర్ హత్య

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగర శివారు ఆరిలోవ ప్రాంతంలో రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. మద్యం విషయంలో ఇద్దరు యువకులతో తగాదాకు దిగడంతో సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాల్ని ఏసీపీ మూర్తి తెలిపారు. దుర్గానగర్‌కు చెందిన ఐ.ఆదినారాయణ (30)పై 2017లో ఒక హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు. దీంతో పోలీసులు ఆయనపై సస్పెక్ట్ షీట్ తెరిచారు. ప్రస్తుతం ఆయన స్తబ్దుగానే ఉన్నాడు. అయితే మంగళవారం రాత్రి ఆయన బాలాజీనగర్ మీదుగా వెళ్తున్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన అప్పికొండ జగదీష్ (25, టైల్స్ పని చేస్తుంటాడు), కంది శివ (21, బీఎస్సీ థర్డ్ ఇయర్) కనిపించారు. వారిద్దరు మద్యం సేవిస్తుండగా వారితో ఉన్న పరిచయం మేరకు తనకు కూడా మద్యం ఇవ్వాలని ఆదినారాయణ డిమాండ్ చేశాడు. దీంతో ఇరు వర్గాల మధ్య చాలా సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆదినారాయణే వారిని కొట్టినట్టు స్థానికుల ద్వారా పోలీసులు గుర్తించారు. అనంతరం గొడవ పెద్దదై జగదీష్, శివ కర్రతో ఆదినారాయణను మోదారు. తీవ్ర గాయాలపాలైన ఆదినారాయణను పోలీసులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. జగదీష్, శివకు కూడా గాయాలవ్వడంతో వారినీ కేజీహెచ్‌కు తరలించారు. మృతుడు ఆదినారాయణకు వివాహం కాలేదని పోలీసులు తెలిపారు. ఆటోనడుపుతూ జీవనం సాగిస్తున్న ఆయనతో గతంలోనే బైండోవర్ చేయించామని తెలిపారు. నిందితుల్లో ఒకరికి కుట్లు పడ్డాయని, ప్రస్తుతానికి ఇద్దరికీ ఫరవాలేదని మూర్తి తెలిపారు.

సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డికి పలువురు మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విజయనగరం జిల్లా భోగాపురం, విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఆయన బుధవారం ఉదయం గం. 9.45 నిమిషాలకు విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడ నుండి హెలికాప్టర్ లో విజయనగరం జిల్లా భోగాపురం బయలుదేరారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్, టిటిడి ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా పరిషత్ అధ్యక్షులు జె. సుభద్ర, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ్ వర్మ, అరకు ఎంపి జి. మాధవి, మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, మాజీ శాసన సభ్యులు రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ 64వ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖ : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరిలోవలో జెండా ఆవిష్కరణ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు సందీప్ మాట్ల డుతూ ఈ దేశంలో ఆరు దశాబ్దాల నుంచి యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కోసం సమస్యలపై పోరాడుతూ..., యువత మద్యం, డ్రగ్స్ బారినపడకుండా అవగాహన సదస్సులు నిర్వహించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఏ.ఐ.వై.ఎఫ్. దేనని అన్నారు. యువకులు అఖిల భారత యువజన సమాఖ్యలో చేరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకి ఇచ్చిన హామీలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరిలోవా ప్రాంతం కార్యదర్శి చరణ్, సహాయ కార్యదర్శి పవన్, సంజు యువకులు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలో సుందరయ్య పేట లో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 64 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి మౌలిక వసతులు కల్పనకై ఏఐవైఎఫ్ అనేక పోరాటాల నిర్వహించిందని అన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించుటకై ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఏఐ వైఎఫ్ దక్కిందని, ఏఐవైఎఫ్ పోరాటాల ఫలితంగానే 18 ఏళ్లకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు.ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగం ఇస్తామని చెప్పి మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి నూతన పరిశ్రమలు తీసు కొస్తానని చెప్పి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చారని ఈ నాలుగేళ్లలో నిరు ద్యోగులకు చేసిందేమీ లేదని ఉద్యోగాలు ఏమోగానీ ఉన్న ఉద్యోగాలను వుడపికారని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటుపరం చేస్తే ఉద్యోగాలు ఎక్కడ ఇస్తారో నరేంద్ర మోడీ, జగన్ నిరు ద్యోగులకు చెప్పాలని అన్నారు. 1959వ సంవత్సరం మే 3 వ తేదీన ఏ ఐ వై ఎఫ్ సంఘంగా ఏర్పడి భగత్ సింగ్,రాజ్ గురు, సుకుదేవ్ , చేగువేరా, అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో అనేక ఉద్యమాలు నిర్వ హించిందని నేటికీ 63 సంవత్సరాలు పూర్తి చేసుకుని 64వ సంవత్సరంలోనికి అడుగు పెట్టిందని అన్నారు. మతో న్మాదానికి, కాషాయ భావ జాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం రూ పొందించి అమలు చేయాలని విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వియ్యపు గణేష్, బొట్టా తులసి, చీరా శ్యామ్, వియ్యపు లక్ష్మణ రావు, గంగు నాయుడు, వంశీ తదితరులు పాల్గొన్నారు

పాడేరు : అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో కర్నూలు జిల్లా పాడేరు పాత బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మాజీ నాయకులు అమర్ జెండావిష్కరించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మువ్వల లక్ష్మణరావు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి మౌలిక వసతులు కల్పనకై ఏఐ వైఎఫ్ రాజీ లేని పోరాటాలు చేస్తున్నదని, 1959 మే 3న ఏఐవైఎఫ్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు, చేగువేరా స్ఫూర్తితో ఏర్పాటై నేటికీ 64 సంవత్సరంలోనికి అడుగు పెట్టిందని మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ పోరాడాలని దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లైనా అంబానీ అదానికి దాసోహం చేస్తూ దేశ అభివృద్ధికి అడ్డంకిగా మారిందని దేశంలో అభి వృద్ధి తిరోగమన పడుతుందని శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయకుండా పాఠ్యాంశాలలో డార్విన్ సిద్ధాంతం భగత్ సింగ్, స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర మొగలుల చరిత్ర లాంటి పాఠ్యాంశాలను తొల గించడం ద్వారా చరిత్ర కను మరుగవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కే చంటిబాబు ప్రకాష్, కే.అరవిందు లక్ష్మణరావు, మహేష్ తదితరులున్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఆదివాసీ వారంతపు సంతల బంద్‌ను వ్యతిరేకించండి

విశాలాంధ్ర - రంపచోదవరం : మావోయిస్టుల పేరుతో ప్రతీ వారం జరిగే ఆదివాసీ వారంతపు సంతలను చత్తీష్‌ఘడ్ రాష్ట్రంలో బంద్ చేయడాన్ని ప్రజాస్వామికవాదులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు(బికే, ఎఎస్ఆర్) డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. దుమ్ముగూడెం, నల్లబెల్లి, చింతూర్ మొదలగు ప్రాంతాలకు చెందిన చిరు వ్యాపారులు చత్తీస్‌ఘడ్ వారంతపు సంతల్కైన బూడుపాడు, ఏంపూరం, భీమారం, కొండపల్లిలో బియ్యం, పప్పులు, ఉప్పులు, బట్టలు లాంటి ఆదివాసుల జీవనానికి అవసరమగు నిత్యావసర సరుకులు అమ్మి ఆదివాసీల అవసరాలు తీరుస్తుంటారని తెలిపారు. అలాగే ఆదివాసులు సేకరించిన అటవీ ఉత్పత్తులు, పండిరచిన పంటలు కూడా కొనుగోలు చేస్తుంటారని చెప్పారు. కొంత వస్తు మార్పిడి కూడా జరుగు తుంటుందని వివరించారు. ఈ పద్ధతుల్లో అటు ఆదివాసులు, ఇటు చిరు వ్యాపారులు తమ బ్రతుకుబండిని లాగుతున్నారని వివరించారు. ఆదివాసీ ప్రజల అభివృద్ధిని మనస్ఫూర్తిగా కోరుకునే మన భద్రాద్రి కొత్తగూడెం పోలీసులు అందులోని దుమ్ముగూడెం, చర్ల సి.ఐ, ఎస్సైలు చేస్తున్నదేమంటే చిరు వ్యాపారులను మావోయిస్టులకు వస్తువులను తీసుకెళు న్నారని ఆర్థికంగా, మానసికంగా, శరీరకంగా తీవ్రంగా వేధిస్తుండడమే కాకుండా ఆదివాసీ సంతలకు పోవద్దని ఆంక్షలు పెడుతున్నారని పేర్కొన్నారు. పైగా మావోయిస్టులకు పేలుడు పదార్థాలు సప్లయి చేస్తున్నారని, వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడం, అరెస్టు చేసి ఉపా లాంటి దేశ ద్రోహం కింద కేసులు పెట్టి జైలుకు పంపు తున్నారని అన్నారు. ఈ విధంగా సంతలు బంద్ కావడంతో ఆదివాసీ ప్రజలు జీవన అవసరాలు తీరక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అక్కడి ప్రజలు ఇప్పపువ్వు, చింతపండు వివిధ అటవీ ఉత్పత్తులను అమ్ముకోవడానికి కిష్టారం, నల్లబెల్లి, చర్ల, దుమ్ముగూడెం సంతలకు వస్తే పోలీసులు అరెస్టు చేసి ఇన్‌ఫార్మర్‌గా మారమని డబ్బుల ఆశ చూపడం, చిత్రహింసలు పెట్టడం మారనిచో మావోయిస్టు సాను భూతిపరులని, మిలీషియా సభ్యులని, సంఘ నాయకులని చూపి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని విమర్శించారు. మరోవైపు తెలంగాణ, చత్తీస్ ఘడ్ బోర్డర్‌లో పోలీసులు నిరంతర కూంబింగ్‌లతో ఆదివాసులు భయంతో అటవీ ఉత్పత్తులు సేకరించలేక ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం లోని 5వ, 6వ షెడ్యూల్డ్, పెసా 1996 చట్టం, 1/70 చట్టం, జీవో .3 ప్రకారం గ్రామ సభలకే సర్వాధికారాలు ఉన్నాయ న్నారు. ఆదివాసీ ప్రాంతాలలో దుకాణాలు, సంతాలు ఒకటేమిటి పరిపాలనంతా ఆదివాసీల దేనని, ఇవి గవర్నర్, రాష్ట్రపతి ద్వారా మాత్రమే గ్రామ సభలు నడుస్తాయని, మన జిల్లా పోలీస్ యంత్రంగానికి, కేసిఆర్ అసెంబ్లీకిగానీ, మోడీ పార్లమెంట్‌కు గానీ ఎలాంటి అధికారాలు ఉండవని గుర్తుంచుకోవాలన్నారు. భారత రాజ్యాంగం దాని చట్టాల కోసం ఇంగిత జ్ఞానం లేని, భారత రాజ్యాంగం దాని చట్టాలను ఘోరంగా ఉల్లంగిస్తూ, అవార్డులు, రివార్డులు, ప్రమోషన్లే లక్ష్యంగా పని చేస్తున్న మన పోలీసు ఆఫీసర్లపై ఊపా, దేశ ద్రోహం కింద కేసులు పెట్టి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. వ్యాపారులు, ప్రజలు ఐక్యమత్యంతో పోరాడి వారంతపు సంతలను సాధించుకోవాలని, మావోయిస్టుల పేరుతో ప్రజలను, వ్యాపారులను వేధించడం, అరెస్టు చేయడం, అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం, ఇన్ ఫార్మర్స్‌గా మార్చుకోవడం తక్షణమే నిలిపివేయాలని, ఆదివాసీ ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తులు సేకరించే విధంగా జిల్లాల కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకొని సంతలకు అనుమతి ఇప్పించి ఆదివాసీ ప్రజలను ఆదుకోవాలని కోరారు. వ్యాపారులు అరెస్టులకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు ఆజాద్ పిలుపునిచ్చారు.

మాదిగ జాతి అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : మాదిగ జాతి అభివృద్ధికి సహకరించాలని నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ను అనకాపల్లి జిల్లా ఎంఆర్పిఎస్ కార్యవర్గ సభ్యులు తుమ్మలపల్లి కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మాదిగ, ఉప కులాల అభివృద్ధి కొరకు మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమం 28 సంవత్సరాలు గడుస్తుందని ఆ విషయంపై శాసనసభలో గళం వినిపించాలని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ను కోరినట్లు తెలిపారు.

ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - పరవాడ : ఐఎన్ టి యుసి 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్ ఎం యు ఎస్ కార్య వర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్టీపీసీ యూనియన్ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.వి శేషుబాబు, తుమ్ రెడ్డి, బి.భీమరాజు, ఎంజెవి లెనిల్ ముఖ్య అతిదులుగా పాల్గొని యూనియన్ జెండాను ఆవి ష్కరించారు. అనంతరం పి.మధుబాబు, ఎల్.సంతోష్ కుమార్ చిత్రపటాలకు పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని కొండ కర్లలో గల ఇచ్చా ఫౌండేషన్ కు చెందిన అనాథ పిల్లలకు ఆహారం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఎంపీ కుమారుడు దంపతులను ఆశీర్వదించిన సీఎం జగన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం ఎంపీ ఎంవీవీ సత్య నారాయణ నివాసంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. రుషికొండలోని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసంలో ఇటీవల వివాహం చేసుకున్న ఆయన కుమారుడు శరత్ చౌదరి, జ్ఞానిత దంపతులను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు.

జట్లమ్మ తల్లికి పసుపు కుంకుమ సమర్పణ

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలో పాండ్రంకి గ్రామ పంచాయతీలో పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ జట్లమ్మ తల్లి కి మంగళవారం పాండ్రంకి, ముని వాని పాలెం, ఏనుగుల పాలెం, కుద్రపల్లి, బర్లపేట, గ్రామాల భక్తులు రైతులు తెల్లవారుజాము మూడు గంటల నుండి 10 గంటల వరకు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమలు అందజేశారు ఇందులో భాగంగా కాళీమాత తప్పిడి గుళ్ళు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పల్లె ఝాన్సీ మహేష్, ఎంపీటీసీ నారాయణమ్మ, రమణ, పిఎసిఎస్ చైర్మన్ అముజూరి అప్పారావు, పూజారి కృష్ణ, శ్రీను, మాజీ ఎంపీటీసీ పిన్నింటి వెంకట్రావు, తాటిపూడి కృష్ణ, రాము, అప్పలరాజు పాల్గొన్నారు.

సప్లమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

విశాలాంధ్ర - భీమిలి : కేబీవీపీ ఆనందపురం, భీమిలి, పద్మనాభం ,మూడు మండలాలకు సంబంధించి సప్లమెంటరీ జూనియర్ కాలేజీలు విద్యార్థులకు ఉత్తమ బోధనకై స్పెషల్ క్లాసులు కండక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులను పిల్లలు బోధనకై నియమించడం జరిగిందని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని, సూచించారు ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, డీవిఈవో సత్యనారాయణ, డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు, ఏపీసి శ్రీనివాసరావు ఖలీషా బేగం, ఎంఈఓ పద్మావతి, చంద్రకళ పాల్గొన్నారు.

జోలపుట్‌లో 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండలంలో గల జోలపుట్ మాక వరం పంచాయతీ పరిధిలో గల బొంద్రుగూడ కులబీరు, కుంబిర్పడ గ్రామలలో వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లి కార్జునరావు ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం జగనన్న నిర్వహించారు.

లుమినస్ కొత్త ప్రచారం 'క్రికెట్ మెయిన్ నో పవర్ కట్'

విశాలాంధ్ర- విశాఖ సిటీ : ఐపీఎల్ ఫీవర్ దేశాన్ని ఊపేస్తున్న వేళ ప్రముఖ పవర్, ఎనర్జీ సొల్యూషన్స్ ప్రొవైడర్ లూమినస్ పవర్ టెక్నాలజీస్ కొత్త క్యాంపెయిన్ 'క్రికెట్ మెయిన్ నో పవర్ కట్' ను ప్రారంభించింది. సులభంగా, వేగవంతమైన ఛార్జింగ్ ఇన్వర్టర్‌లతో ఈ ప్రచారం ఇటీవల ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇనస్టాగ్రామ్, యుట్యూబ్ సహా అన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ప్రసారం ప్రారంభమైంది. టీవీ, ప్రింట్, ఓటీటీలో కూడా ప్రసారమవుతోంది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. ఈ ప్రచారంలో భాగంగా విడుదలైన మొదటి ప్రచార చిత్రంలో జట్టులోని ప్రముఖ ఆటగాళ్లైన యుజ్వేంద్ర చాహల్, రవిచంద్రన్ అశ్విన్, జోస్ బట్లర్ తదితర ప్రముఖ ఆటగాళ్లు ఉన్నారు. ఫాస్ట్ ఛార్జింగ్, హెవీ డ్యూటీ ఇన్వర్టర్‌లతో పవర్ బ్యాకప్ ప్రాముఖ్యతను వివరించడానికి ప్రయత్నిస్తుంది. ఈ సందర్భంగా లుమినస్ ఉపాధ్యక్షురాలు, చీఫ్ స్ట్రాటజీ ట్రాన్స్‌ఫర్మేషన్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ నీలిమా బుర్రా మాట్లాడుతూ లూమినస్ పవర్ టెక్నాలజీస్ క్రికెట్ అభిమానుల ఆసక్తిని ఆకర్షించడానికి బ్రాండ్‌లకు ఒక అద్భుతమైన వేదిక అన్నారు.

ఇన్నోవా క్రిస్టా టాప్ గ్రేడ్స్ ధరలను ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర - అల్లూరి జిల్లా : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) నేడు తమ నూతన ఇన్నోవా క్రిస్టా రెండు గ్రేడ్స్ (జెడ్‌ఎక్స్ మరియు వీఎక్స్) ధరలను వెల్లడించింది. టయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ ఈ వాహనం మెరుగైన ఫ్రంట్ ఫేసిమా కలిగి ఉంటుందనీ, దీనిని కఠినమైన ధృడమైన ప్రదర్శన కోసం నిర్ధిష్టమైన ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచు కుని రూపొందించబడిందన్నారు. తద్వారా భారతీయ కుటుంబాలు, వ్యాపారవేత్తలు, కార్పోరేట్ అవసరాలు తీరుస్తుందనీ. ఎక్స్ షో రూమ్ ధరలు దేశవ్యాప్తంగా అన్ని గ్రేడ్‌లకూ వర్తిస్తాయన్నారు. ప్రీమియం కలర్స్‌కు అదనపు ధరలు వర్తిస్తాయనీ, తమ విభాగంలో ఈ ప్రతిష్టాత్మక ఎంపీవీ అగ్రగామిగా 2005లో మార్కెట్‌లో విడుదలైన నాటి నుంచి నిలువడంతో పాటుగా ఇప్పటి వరకూ ఒక మిలియన్‌కు పైగా యూనిట్లు విక్రయించబడ్డాయని చెప్పారు.

విద్యుత్, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ చందక లక్ష్మీ చేతుల మీదుగా ఆనందపురం గ్రామ పంచాయతీ, విద్యుత్ పారిశుధ్య కార్మికులకు, దుస్తులు ఎండ తగల కుండా తలకి టోపీలు ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో ఇవ్వడం జరుగుతుంది.అలానే ఈ సంవత్సరంలో భాగంగా బుధవారం పారిశుద్ధ కార్మికులకు ఎలక్ట్రిషన్ కు సర్పంచ్ వారి కుమారుడు చందక.బాబి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి యేటా దుస్తులు పంపిణీ చేయడం పట్ల కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.

వాలంటీర్ నియామకానికి ఇంటర్వ్యూ

విశాలాంధ్ర - ముంచింగి పుట్టు : మండల పరిధిలో గల బాబు సాల గ్రామ పంచా యతీ బల్లుగుడ గ్రామంలో ఖాళీగా ఉన్న వాలంటీర్‌ని నియమించమనీ ఇఓపిఆర్‌డిఓ చిన్నాన్న తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో ఆదేశాల మేరకు గతంలో కాళీ చూపించడంతో బళ్ళుగూడ గ్రామానికి చెందిన ఒక్క వ్యక్తి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడంతో అతనికి ఈ రోజు ఎంపిడిఓ గారి ఆదేశాల మేరకు ఇంటర్వ్యూ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ టైపిస్ట్ రామారావు పాల్గొన్నారు.

శర వేగంగా తారు రోడ్డు నిర్మాణ పనులు

జున్నుల, తాజంగి గ్రామాల మధ్య ఉన్న అన్ని గ్రామాలకు రహదారి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని కొత్త పాలెం, తాజంగి పంచాయతీ లకు సంబంధించిన తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. కొత్త పాలెం పంచాయతీ లోని జున్నుల గ్రామం నుంచి మామిడి పల్లి, బురిసింగి, బాసంగి కొత్తూరు మీదుగా తాజంగి పంచాయతీ కేంద్రం వరకు సుమారు 15 కిలో మీటర్ల రహదారి మధ్యలో బారీ వంతెన నిర్మాణం సహా తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగు తున్నాయి. ఇంత కాలం అంతంత మాత్రంగా ఉన్న ఈ రహదారి గతంలో తారు రోడ్డే అయినప్పటికీ మరమ్మతుల పాలవడంతో పాలకులు, అధికారులు దాని స్థానంలో కొత్తగా తారు రోడ్డు వేయాలని తలచారు. టెండర్ల ద్వారా పనులు దక్కించు కున్న గుత్తే దారుడు మరమ్మత్తు లకు గురైన తారు రోడ్డు ను జేసీబీల సహాయంతో తొలగించడంతో రాళ్లు తేలిన రహదారిలో గడచిన కొన్నేళ్లుగా వాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రస్తుతం ఈ మార్గంలో రహదారి తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండడంతో ఈ ప్రాంత ప్రజల రహదారి సమస్య త్వరలోనే పరిష్కారం అయ్యే అవకాశాలు కనిపిస్తుండడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : గంగవరం క్రీడలు శారీరిక మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని రంప చోడవరం ఏఎస్‌పి జగదీష్ అడహల్లి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గంగవరం యువ సేన, ఓల్డ్ టైగర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ సర్పంచ్ స్వర్గీయ కలుముల కామరాజు దొర మెమోరియల్ టోర్నమెంట్ 6 నియోజవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సర్పంచ్ కలుముల అక్కమ్మ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడాకారులు పోటీలలో గెలుపు ఓటమి సహజమని ఆయన అన్నారు. జడ్పిటిసి సభ్యురాలు బేబీ రత్నం మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపు ఓటమిలను స్వాగతించాలన్నారు. తొలిత స్వర్గీయ కలుములు కామరాజు దొర చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్ర హానికి ఏఎస్‌పి జగదీష్, సర్పంచ్ అక్కమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాదేవి, ఉప సర్పంచ్ వరదా వెంకటేశ్వర్లు దొర, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ వై రాంబాబు, ఎస్ఐ చిన్నబాబు, అడిషనల్ ఎస్ఐ రెడ్డి, గంగవరం పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ భావన, డాక్టర్ కెవిన్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కృష్ణ, బిజెపి నాయకులు సత్యనారాయణమ్మ, బుల్లి కొండల దొర, బుజ్జి రెడ్డి, రమేష్ దొర, వైసిపి నాయకులు దిండి నాగ మహేష్ రమేష్,జనసేన మండల కన్వీనర్ సిద్దు, రాజు, యువసేన, ఓల్డ్ టైగర్స్ సభ్యులు అనిల్ కుమార్, రాంబాబు, కళ్యాణ్, శివ, సతీష్, సుధీర్, మల్లిక్, శ్యామ్, హనుమంతరావు, చిట్టి శంకర్ పట్నాయక్, కరీం, చంద్రరావు, శేషా చార్యులు, నాగేశ్వరరావు, జయ కృష్ణ పట్నాయక్, సాయి వెంకట్, వెంకటరమణ, రాంబాబు తదితరులు ఉన్నారు.

పత్రికా స్వేచ్ఛను ప్రతి ఒక్కరూ కాపాడాలి : సర్పంచ్ రాంబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : పత్రికా స్వేచ్ఛను ప్రతి ఒక్కరూ కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు వెలికి తీసి అటు అధికారులను, ఇటు ప్రజాప్రతినిధులను చైతన్య వరచడమే గాక ఆ సమస్యల పరిష్కారానికి పత్రికా ముఖంగా తమ వంతు కృషి చేస్తున్న పాత్రికేయుల సేవలు ఎనలేనివన్నారు. నిజాన్ని నిర్భ యంగా తమ గళంతో వినిపించడమే గాక తమ కలంతో సమాజానికి చాటి చెప్పే ఫోర్త్ ఎస్టేట్ పాత్రికేయులు అన్నారు. తరతరాలుగా పాత్రికేయులు పోషిస్తున్న పాత్ర ద్వారానే ప్రపంచంలో ఏ విషయమైనా క్షణాల్లో ప్రజలకు తెలిసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికీ పత్రికలకు ఉన్న పాత్ర ఎక్కడ తగ్గలేదు అన్నారు. సోషల్ మీడియా చెక్కర్లు కొడుతున్నప్పటికీ పత్రికలలో ప్రచురితమయ్యే వార్తలకే విలువ ఉంటుందన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా పాత్రికేయ లోకానికి (మిత్రులకు) ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన కుంభరవిబాబు

విశాలాంధ్ర - అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్, కుంభా రవిబాబు బుధవారం విశాఖ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికారు. ఈరోజు విజయనగరం జిల్లా భోగాపురం ఇంట ర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు శంకుస్థాపన చేయనున్నారు. వీటితో పాటు విశాఖలో ఆదాని డేటా సెంటర్, విజయనగరంలో తారకరామా జలాశయం, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లకు శంకుస్థాపన చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖకు విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు.

బస్టాండ్ లేక ప్రయాణికులు ఇబ్బందులు

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : మండల కేంద్రం మారేడుమిల్లి లో ప్రయాణికులకు నిలువ నీడ లేక ప్రయాణం చేసే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఎండాకాలం మొదలవడంతో ప్రయాణికులు బాధలు వర్ణనాతీతం ప్రతిరోజు మారేడుమిల్లి మీదుగా గోకవరం రాజమండ్రి కాకినాడ చింతూరు భద్రాచలం అలాగే మారేడుమిల్లి మండలం మీదుగా వైరామవరం మండలంలోని గుర్తుతెడు పాతకోట తదితర గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రాజమండ్రి కాకినాడ గోకవరం రాజోలు నర్సీపట్నం వలు డిపోలకు చెందిన బస్సులు నడుస్తూ ఉంటాయి. ఈ క్రమంలో ప్రయాణికులు బస్సుల కోసం రోడ్డు మీదే వేచి చూడాల్సిన పరిస్థితి రోడ్డు పక్కన ఉన్న దుకాణాల దగ్గర బస్సు కోసం నిరీక్షిస్తూ ఉంటారు. అలాగే విద్యార్థులు ఉద్యోగులు ముఖ్యంగా మహిళలు వృద్ధులు చంటి బిడ్డ తల్లులు అలా రోడ్డు మీద బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి. గతంలో లక్ష రూపాయల వ్యయం వెచ్చించి ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం చేపట్టారు ఆ బస్టాండ్ వల్ల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. కొన్నాళ్ల వరకు ఆ బస్టాండ్ ప్రయాణికులకు తన సేవను అందించింది. తర్వాత కాలక్రమేణ భద్రతా కారణాల దృష్ట్యా బస్టాండ్ ఉపయోగకరములో లేకుండా నిరుపయోగంగా మారింది, అప్పటినుండి ప్రయాణికులు బస్సుల కోసం రోడ్ల మీదే ఎండైనా వానైనా భరిస్తూ బస్సుల కోసం నిరీక్షణ మొదలైంది, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రయాణికులకు కూసింత నీడను కూర్చోవడానికి చోటును (ప్రయాణికుల విశ్రాంతి భవనం) కల్పిస్తారని పలువురు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

నర్సీపట్నంలో రాయల్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నంలో బెంగ ళూరు ప్యాలెస్ ముఖద్వారంతో రాయల్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ప్రారం భోత్సవ కార్య క్రమానికి కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి కోనేటి రామకృష్ణ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏకాశివ వైసిపి నాయకులు యాదగిరి శేషు బాల వినాయక ఆలయ కమిటీ చైర్మన్ దేవత అరుణ హాజరయ్యారు ఈ సంద ర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డ్రాగన్ ట్రైన్, చిల్డ్రన్ జెయింట్ వీల్ తదితర వాటిని ప్రారంభించారు. అలాగే పలు రాష్ట్రాల నుండి వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేయ బోతు న్నారు. 45 రోజులపాటు ఎగ్జిబిషన్ ఉంటుందని నిర్వాహకులు సుబ్రహ్మణ్యం, హరి, వెంకట్ రెడ్డి ప్రసాద్ లు పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ సమ యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పిల్లలు పెద్దలు ఎగ్జిబిషన్కు వచ్చి వీటిని తిలకించాలని వారు కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్మీ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం నేషనల్ హైవే పైన బుధ వారం వేకువ జామున రెండున్నర గంటల సమయంలో వేములవలస వెంకటేశ్వర స్కూల్ సమీపాన పెందుర్తి నుండి శ్రీకాకుళం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భీమిలి మండలం చిప్పాడా విలేజ్ కి చెందిన సరగడ భరద్వాజ్ వయసు 25 సంవత్సరాలు, రాంగ్ రూట్లో కారును ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి వైద్య నిమిత్తం వైజాగ్ తరలించారు. అనంతరం పరిశీలించిన వైద్యులు మృతి చెందారని తెలిపారు భరద్వాజ్ ఇండియన్ ఆర్మీలో ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నాడు ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్లో విధులు చేస్తున్నారు, ఇంకా వివాహం కాలేదు పండగ నిమిత్తం పది రోజులు సెలవుపై తన స్వగ్రామానికి చేరుకున్నాడు, ఇంతలోనే ఇలా జరగడం పట్ల కుటుంబం అంతా శోకసంద్రంలో మునిగిపోయింది బాడీని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, బంధువులకు అప్పగించారు. తన సోదరుడు ఫిర్యాదు మేరకు సిఐ రామచంద్ర రావు ఆదేశాల మేరకు ఎస్ ఐ నరసింహమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి : పోరాట కమిటీ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పరిరక్షణలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రాస్తారోకోలు సందర్భంగా పోలీసులు పోరాట కమిటీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక దివాలా కోరు విధానాలకు నిద ర్శనం అన్నారు. అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. ప్రజల ఆకాంక్షలను గాలికి వదిలేసిన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు వచ్చే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు.బుధవారం ఉదయం కూర్మన్నపాలెంలో పోరాట కమిటీ నాయకులను అరెస్టు చేసి స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ లొ నిర్బంధించారు. పోలీస్ లు అరెస్టు చేసిన వారిలో డి.ఆదినారాయణ, జే అయోధ్యరామ్, ఎన్,రామచంద్రావువరసాల శ్రీనివాసరావు, 78వ వార్డు కార్పొరేటర్ గంగారాం,యు, రామస్వామి, కెయం.శ్రీనివాస్ రమణమూర్తి, ఉమా మహేశ్వరరావు, వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాస్ సన్యాసిరావు,ఎన్ రామారావు, వి.ప్రసాద్, రాజా, నాగేశ్వరరావు, గండి అప్పలనాయుడు మొత్తం 26 మంది పోరాట కమిటీ నాయకులు ఉన్నారు.

నేడే చింతూరులో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి బహిరంగ సభ

విశాలాంధ్ర - దేవిపట్నం : సిపిఎం సిపిఐ ఉభయ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార భేరి బహిరంగ సభ గురువారం చింతూరు మండల కేంద్రంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావులపల్లి వెంకయ్య పాల్గొని మాట్లాడనున్నారని రంపచోడవరం జిల్లా సిపిఎం కార్యదర్శి బొప్పెన కిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పెట్రోల్ డీజిల్ ధరలతో ప్రజల బతుకులు మంట రేగిందని గ్యాస్ బండలు గుడిబండగా మారాయని. కార్మికుల కనీస వేతనాలు ఇవ్వడం లేదని విద్య వైద్యం మరియు ఉపాధి పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం గురించి వేసిందని ఎస్టి సబ్ ప్లాన్ రద్దు చేయడంతో రోడ్లు త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తల్ల డిల్లీ పోతున్నారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు పునరావాసం సమస్యలు. నివాసి రిజర్వేషన్ల రద్దు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రక్రియ. అటవీ నివాసితుల హక్కుల గుర్తింపు చట్టం పై. గిరిజనులను భూమి నుండి తొలగింపునకు కుట్ర పై. పీసా ఎన్నికల నిర్వహణ. నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్లో చేర్చటానికి. ప్రజా పోరాటాలను బలపరిచేందుకు గాను ఈ బహిరంగ సభలో వక్తలు మాట్లాడనున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచి జాతీయ చైర్మన్ డాక్టర్ మీడియం బాబురావు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం. వీరితో పాటుగా సిపిఐ సిపిఎం జిల్లా నాయకులు ప్రసంగించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు చింతూరులో రెండు కేంద్రాల నుండి భారీ ప్రదర్శన ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటలకు ప్రభుత్వ పాత ఆసుపత్రి ఆవరణలో వేలాది మందితో ప్రచార బేరి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సభకు ప్రజలు అత్యధికంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరడమైనది.

తాజంగి కేజీబీవీలో ఇంటర్‌లో సున్నా ఉత్తీర్ణత

- ఒక సబ్జెక్టులో ఐదుగురు విద్యార్థులకు సున్నా మార్కులు
- అధ్యాపకులను పూర్తిస్థాయిలో నియమించకపోవడం వలననే అంటున్న సిబ్బంది

విశాలాంధ్ర - చింతపల్లి : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందంటూ వైకాపా ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ అల్లూరి జిల్లాలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఏడాది వెలువడిన ఇంటర్ ఫలితాలతో, విద్యా విధానంలో ప్రభుత్వ డొల్లతనం బట్టబయలైంది. ఈ ఏడాది వెలువడిన ఇంటర్ ఫలితాలలో మన్యంలోని అనేక కేజిబివి కళాశాలలో సున్నా ఉత్తీర్ణత నమోదు కావడంతో విద్యాశాఖ పనితీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేజిబివి ఫలితాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యా విధానంలో అతి చెత్త ఉత్తీర్ణత పేరిట గిన్నిస్ రికార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని పలువురు సెటైర్లు వేస్తున్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం తాజంగి కేజీబీవీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలలో మొత్తం 78 మంది విద్యార్థులకు గాను 76 మంది విద్యార్థినిలు పరీక్ష రాయగా ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించలేదు. ఇక్కడి నుండి ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం 37, ద్వితీయ సంవత్సరం 39 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వారిలో నుండి ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించక పోగా, ఒక సబ్జెక్టులో ఐదుగురు విద్యార్థులకు సున్నా మార్కులు రావడంతో పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. దీనితో తాజంగి కేజిబివి అంటేనే విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. గతంలో కేజీబీవీ విద్యాలయాలలో సీటు కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఎగబడేవారు. కానీ ఈ ఫలితాలతో ఆ విద్యాలయాలలో చేర్పితే తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఏడాదితో పోలిస్తే ఈ విద్యా సంవత్సరం ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మరింత దిగజారింది. ఈ ఫలితాలతో కేజీబీవీ విద్యాలయాలలో విద్యాబోధనపై అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. కళాశాలలో ఉన్న సాధక బాధలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళుతూ నిర్ణిత విద్యా సమయానికి సిలబస్ ను పూర్తి చేసే విదంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేజిబివి పర్యవేక్షణ అధికారులపై ఉంటుంది. కాని ఇక్కడ ఆ పరిస్థితి లేదని, అందుకే ఈ పరిస్థితి వచ్చిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన విద్యాలయాలలో విద్యాబోధన ఈ విదంగా ఉంటే తమ పిల్లలు రేపు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కాగలరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకుని, గిరిజన విద్యాలయాలపై దృష్టి సారించి, విద్యా విధానం మెరుగు పరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తు విద్యా సంవత్సరాలపై ప్రస్తుత ప్రభావం పడే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మన్య ప్రాంత పాఠశాలలపైనే కాకుండా, ఆశ్రమ వసతి గృహ పాఠశాలలు, కేజీబీవీ విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను, అధ్యాపకులను, సిబ్బందిని నియమించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

మోదీజీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ...?

ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ వై.రాంబాబు

విశాలాంధ్ర - పెందుర్తి: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెందుర్తి ఏరియాలోని సుజాతనగర్, గిరిప్రసాదనగర్ కాలనీలో విశాఖ జిల్లా కన్వీనర్ వై.రాంబాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆరు దశాబ్దాల నుంచి యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కోసం ఏఐవైఎఫ్ పోరాడుతోందని అలాగే యువత మద్యం, డ్రగ్స్ బారిన పడకుండా విశ్వ విద్యాలయాల్లో అవగాహన సదస్సులు నిర్వహణ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన చరిత్ర ఏ.ఐ.వై.ఎఫ్ ది అని కొనియాడారు.

మోడీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు హామీ నెరవేర్చడంలో విఫలం చెందారని, అలాగే ప్రతి ఏడాదీ జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామన్న సిఎం జగన్మోహన్ రెడ్డి మరిచిపోయారని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ప్రాంతం కార్యదర్శి పవన్,అధ్యక్షులు- లక్ష్మి నరసింహ. యువకులు పాల్గొన్నారు.

హోటల్స్ ట్రేడ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

జిల్లా పర్యాటక అధికారి అశోక్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: హోటల్స్ ట్రేడ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా పర్యాటక అధికారి కె.అశోక్ తెలిపారు. హోటల్స్, లాడ్జీలు, రెస్టారెంట్లు, వెల్నెస్ సెంటర్లు, ట్రావెల్ ఆపరేటర్స్ ట్రేడ్ రిజిస్ట్రేషను చేసుకోవాలని పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ట్రేడ్ రిజిస్ట్రేషను చేయించుకుంటే రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్‌తో పాటు, కేంద్ర ప్రభుత్వ సహకారం నిధి ద్వారా ఇవ్వడం జరుగుతుందని, ఈ సర్టిఫికెట్ పొందిన వారికి పర్యాటక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. హెూటల్స్, రెస్టారెంట్స్, లాడ్జిలు, గెస్ట్ హౌస్‌లకు మూడు వందల రూపాయలు, హెూం స్టేలు, ఫాం స్టేలకు రెండు వందల రూపాయలు, టూర్ బోటు ఆపరేటర్స్, ఎడ్వంచర్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్ ఆపరేటర్స్‌కు అయిదు వందల రూపాయలు, వెల్నెస్ సెంటర్లు, కన్వెన్షన్ హాలు, సర్వీస్ అపార్టుమెంట్స్ అయిదు వందల రూపాయలు ప్రకారం www.aptourism.gov.in వెబ్ సైటు ద్వారా రిజిస్ట్రేషను చేసుకోవాలని, వివరాలకు 7032078669, 7989300536ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

శంకుపర్తి రోడ్డుకు మోక్షం కలిగించండి మహాప్రభో

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని గుమ్మకోట పంచాయతీ సంకుపర్తి రోడ్డు పనులకు అటవీ శాఖ అడ్డంకులు తొలగించి రహదారి పనులను పూర్తి చేయండి మహాప్రభో అంటూ స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావు నేతృతంలో స్థానిక గిరిజనులు మోకాళ్ళపై మొక్కుతూ బుధవారం నిరసన చేపట్టారు. ఐదేళ్ల క్రితం మంజూరైన రహదారి నిర్మాణ పనులు నేటికీ పూర్తి కాలేదని ఎట్టకేలకు రహదారి పనులు చేయాలని అధికారులు చెప్పడంతో రెండు రోజుల క్రితం పనులు ప్రారంభించగా మరల ఫారెస్ట్ అధికారులు వచ్చి అనుమతులు లేవు రహదారులు చేపట్టవద్దని నిలిపివేయడంతో గిరిజనుల ఆశపై నీళ్ల చల్లినట్టు అయిందని అప్పారావు అన్నారు. గుమ్మకోట నుంచి సుమారు 7 కిలో మీటర్ల రహదారిలో శంకుపర్తి, శతాభి ,గాలిపాడు మెట్టువలస గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేక నిత్యము స్థానిక గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. రహదారితో సమస్యతోపాటు గాలిపాడు, శంకుపర్తి, శతాభి, మెట్టువలస, బూర్జవలస గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ సర్పంచ్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కరణంరెడ్డికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - గాజువాక సిటీ: భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జన్మదిన వేడుకలు పాత కర్న వానిపాలెం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గ నలుమూలల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో గల నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదేశాల మేరకు గాజువాక ప్రాంతంలో పార్టీ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాస్,సిరసపల్లి నూకరాజు, సోంబాబు, సిరసపల్లి అప్పారావు, రోహిణి, శ్రీరామమూర్తి, కట్టా పద్మ, గీతా సింగ్, జీలకర్ర రమణ భువనేశ్వరి, కోసూరు తాతారావు, పేర్ల అప్పారావు, పేర్ల సత్యారావు, టి.వెంకట్రావు, తిరుమలరాజు, కృష్ణంరాజు, సోమశేఖర్, అయ్యల నాయుడు, సత్తిబాబు, రాజశేఖర్, రామస్వామి, గణేశ్, ఏఎస్ఆర్, జాగారవు శ్రీను, డిల్లీశ్వరరావు, సాలాపు నూకరాజు, గరికిన పైడిరాజు, ద్వారపురెడ్డి సూర్యనారాయరెడ్డి, ఆనంద్ కుమార్, నాగేశ్వరరావు, రంజిత్, రాహుల్, భారతి, సుహాసిని పాల్గొన్నారు.

అక్రమ సారాకి బలవుతున్న పేదలు



విశాలాంధ్ర - వి.మాడుగుల: మద్యం మత్తులో యువత జోగుతోంది. మద్యం వినియోగం తగ్గించాలని ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్న అవి సఫలీకృతం కావడం లేదు. ప్రభుత్వం మద్యం వినియోగాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో మద్యం ధరలను పెంచి విక్రయాలు సాగిస్తున్నప్పటికీ అవి అంతగా ప్రయోజనం ఇవ్వలేకపోతున్నాయి. దీంతో మద్యానికి బానిసలైన వ్యసన పరులు తక్కువ ధరకే లభిస్తున్న సారాయి వాడకంపై మక్కువ చూపిస్తున్నారు. బుట్ల జాలంపల్లి, రాజుపాలెం ,కాశీపురం వంటి పలు గిరిజన గ్రామాలలో సారాయి అమ్మకాలు సాగుతూ ఉండడంతో వాటిని సేవించిన మద్యం ప్రియులు తీవ్ర అనారోగ్యానికి గురై వారితోపాటు వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అక్రమ సారాయి నిరోధానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

తునిపాలెంలో గ్రంథాలయానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - పద్మనాభం: స్థానిక మద్ది పంచాయతీకి చెందిన తునిపాలెం గ్రామంలో బుధవారం నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షుడు కంటుబోతు రాంబాబు, తదితరులు శంకుస్థాపన చేశారు. గ్రంథాలయ భవన నిర్మాణానికి మండల పరిషత్ సాధారణ నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ఎంపీపీ రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో మద్ది సర్పంచ్ బుగత సత్యనారాయణ, సన్యాసమ్మ, పంచాయతీ వార్డు సభ్యులు, వైయస్సార్ పార్టీ గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఒకటో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఇఒ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల పిల్లల ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే తొలి విడత దరఖాస్తులు స్వీకరించారు. రెండో విడతగా ఈ నెల 6 నుంచి 15వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.

5న వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండల కేంద్రంలోని కొత్తవీధిలో నిర్మించిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈ నెల 5న విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంతం ఆదినారాయణ, ఆరిపాక శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నుంచి ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు, పూజలు ప్రారంభించినట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట రోజున కల్యాణం జరిపి, మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశామన్నారు.

నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

విశాలాంధ్ర - సీలేరు: సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో రెండు యూనిట్లు నిలిచి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. జెన్‌కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన యూనిట్లను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీర్ బి.శ్రీధర్ పర్యవేక్షణలో మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. నాలుగో యూనిట్ ట్రస్ట్ ప్యాడ్లు కాలిపోయాయని గుర్తించినట్లు తెలిపారు. యూనిట్‌ను పూర్తి స్థాయిలో విడదీస్తే నష్టం ఏ మేరకు ఏర్పడిందో తెలుస్తుందన్నారు. మొదటి యూనిట్ బటర్‌ఫ్లై వాల్వ్ పనులు జరుగుతున్నాయని, సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

ఆరిలోవ మరో దారుణం

కనికారం లేని కన్న పేగు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అప్పుడే పుట్టిన పసికందు కాగితంలో చుట్టేసి మేడపై నుండి విసిరేసిన ఘటన ఆరిలోవ తోటగురువులో కలకలం రేపింది. కన్న పేగుకు కనికరం లేకుండా పడేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పసికందును ఆసుపత్రికి తరలించారు. అయితే పసికంతో మృతి చెందడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - కొమ్మాది: మే డే సందర్భంగా సీఐ టీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులు కళా ప్రదర్శనలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మధురవాడ జోన్ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా మధురవాడ 7వ వార్డు ద్రోణంరాజు కళ్యాణ మండపంలో వారోత్సవాల్లో భాగంగా ఈ సాంస్కృతిక కార్యక్రమంను నిర్వహించారు. కార్మికులు, వారి పిల్లలు వివిధ కళా ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అభ్యుదయ గీతాలు ఆలపించడంతో పాటు, కార్మిక, అభ్యుదయ, జానపద గీతాలకు నృత్యాలు చేశారు. వీక్షకులను ఎంతగానో అలరించారు. ఈ ప్రదర్శనలు మల్లయ్య పాలెం, పరదేశి పాలెం, కొమ్మధి ఎస్ సి కాలనీ నుండి వచ్చిన కళా కారులు ప్రదర్శించారు. బి.పుణ్యవతి,డి ఉమాశైలజ, కే తేజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కే ఎస్ వి కుమార్, సీఐటీయూ జోన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.రాజు కుమార్, డి.కొండమ్మ, ఇతర సంఘాల నాయకులు జి.కిరణ్, ఎస్.రామప్పడు, సిహెచ్ శేషుబాబు పాల్గొన్నారు.

6న మాడుగుల మోదకొండమ్మ జాతర



విశాలాంధ్ర - వి.మాడుగుల: ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి జాతరను జూన్ 6న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పల అప్పలరాజు తెలిపారు. జాతరను పురస్కరించుకొని ఈనెల 7న అమ్మవారి పండుగ చాటింపు, తొమ్మిదిన అమ్మవారి పాదాలను శతకం పట్టు వద్ద ప్రతిష్టించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

పోర్టు గెడ్డలో పూడిక తొలగింపు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పోర్ట్ గెడ్డలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నీరు నిలవ ఉండకుండా విశాఖ పార్లమెంటరీ టీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి పులి భాభీ పూడిక తీయి ంచారు. అకాల వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయం కాకుండా ఎగువ నుండి నీరు చక్కగా సముద్రంలో కలిసేలా నెలలో రెండు మూడు సార్లు పోర్ట్ కాలువలో పూడిక తీత పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీలలో వేయవద్దని మనవి చేశారు.

గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా మోదకొండమ్మ జాతర

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా మోదకొండమ్మ జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈనెల 14,15,16 తేదీలలో నిర్వహించనున్న మోదకొండమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం రెండవ విడత సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవంలో నిరంతరం రెండు షిఫ్టులలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని పంచాయతీ విభాగం.. అధికారులను ఆదేశించారు. పట్టణంలోను, ఉత్సవంలోను తాగునీటి సమస్యలు లేకుండా ప్రత్యేకంగా ట్యాంకర్ల తో తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచనలు జారీ చేసారు. మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలందించాలని, మూడు అంబులెన్సులను అందుబాటులో ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్, ఎ.ఎస్పి కె. ధీరజ్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఐటిడిఏ ఎపిఓలు వి. ఎస్. ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, డిపిఓ కొండల రావు, డి.ఎల్. పి ఓ,పి. ఎస్. కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి. వి. ఆర్. ఎం. రాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన విన్నయ్య దొర, గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు, ఉపాధ్యాక్షులు వంతినభ రాజబాబు, ప్రధాన కార్యదర్శులు నవర మోదకొండబాబు, తమర్భ ప్రసాదరావు నాయుడు, సంయుక్త కార్యదర్శులు మాగాపు సత్యమోహన్, బూరెడ్డి రాము, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయొద్దు

విశాలాంధ్ర - చింతపల్లి: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాల ఐక్యవేదిక సిపిఐ, సిపిఎం ఇతర వామపక్ష పార్టీల నిర్ణయం మేరకు విశాఖలో రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలలో భాగంగా బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి వేములపూడి రామకృష్ణ, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్‌ల ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించి, ప్రత్యక్షంగా పాల్గొనాలని నిర్ణయిం చాయని అయితే గడిచిన 810 రోజులు పైగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఎలాగైనా అమ్మేస్తాం అని మొండిగా వ్యవహరించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, స్వంత గనులు కేటాయించాలని, వర్కింగ్ కేపిటల్ ఇచ్చి ఉక్కును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మజ్జి రాంబాబు, రామారావు పాల్గొన్నారు.

రవికుమార్‌కు బహుముఖ ప్రజ్ఞాశాలి పురస్కారం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సీనియర్ జర్నలిస్టు ధవళేశ్వరపు రవికుమార్‌కు 'బహుముఖ ప్రజ్ఞాశాలి' పురస్కారాన్ని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అందజేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గత నెలలో ఈ పురస్కారాన్ని ప్రకటించింది. గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో మంగళవారం పురస్కారాల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ప్రెస్‌అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, మాజీమంత్రి కామినేని శ్రీనివాసరావు తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ కు అతిథులు పురస్కారాన్ని ప్రదానం చేశారు. పాతికేళ్లుగా మీడియాలో వివిధ హెూదాల్లో పనిచేసిన రవికుమార్ ఫొటో జర్నలిస్టుగా, కార్టూనిస్టుగా, వార్తా విశ్లేషకునిగా, రచయితగా కూడా గుర్తింపును తెచ్చుకున్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సిబ్బంది చొరవ చూపాలి: ఎంపీడీఓ

విశాలాంధ్ర - చింతపల్లి: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని వివిధ అంశాలపై ఆ పథకం సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించినట్టు ఎంపీడీవో లాలం సీతయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఈ క్రింది అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరగాలని, జాబ్ కార్డులు లేని వారి వివరాలు గురువారం ఉదయం 11 గంటలలోపు ఉపాధి హామీ కార్యాలయానికి అందించాలని, ఆధార్ ఆథెంటికేషన్ 100% పూర్తి చేయాలని అన్నారు. అనంతరం మధ్యాహ్నం వాలంటీర్ పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూలలో రెండు పోస్టులకు గాను మూడు దరఖాస్తులు రాగా, కొత్తపాలెం గ్రామ పంచాయతీలో ఒక ఖాళీకి గాను ఇద్దరు హాజరయ్యారని, అదేవిధంగా కుడుము సారి పంచాయతీలోని ఒక పోస్టుకు ఒక్కరే హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉపాధి హామీ పథకం ఏపీవో కొండబాబు, ఈసీ సంజయ్, హౌసింగ్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి రవీంద్ర పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిలదీసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - కోటవురట్ల: మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. సమస్యల పరిష్కరించని సమావేశాలు ఎందుకని అధికారులను నిలదీశారు. సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు సింగంపల్లి అప్పలనాయుడు అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మొదట గత సమావేశంలో గుర్తించిన సమస్యలు వాటి పరిష్కారంపై అధికారులు సమాధానం ఇచ్చారు అనంతరం శాఖల వారిగా చర్చ కొనసాగింది. హౌసింగ్, ఆర్డబ్ల్యుఎస్, ఉపాధి హామీ, విద్యా, వైద్య ఆరోగ్య, రెవిన్యూ ,శిశు సంక్షేమం, వెలుగు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వ్యవసాయం, పశు వైద్య శాఖ తదితర శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చ కొనసాగించారు. మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నప్పటికీ పోలీస్, రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని జడ్పిటిసి ఉమాదేవి ప్రశ్నించారు. కోటవురట్ల లో జగనన్న హౌసింగ్ కాలనీలకు సరైన రహదారి సౌకర్యం లేక లబ్దిదారులు పలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ వీవీ సూర్యరావు సభలో ప్రశ్నించారు. సమావేశాలకు రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు అంతా పోడియం వద్దకు వెళ్లి ఎంపీడీవో చంద్రశేఖర్ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి ప్రేమ సాగర్, పంచాయతీరాజ్ ఏఈ వర్మ, ఉప తహసిల్దార్ సోమశేఖర్, ఎపిఓ గంగు నాయుడు పలువురు అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

అల్లిపురంలో దేవాలయ భూములను కాపాడండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ దక్షిణ నియోజకవర్గం అల్లిపురం ప్రాంతంలో గల బల్లిగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూములు పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ బుధవారం ఆలయ ఈవోకి, సహాయ కమిషనర్ ఎండోమెంట్స్‌కి వినతి పత్రం అందజేయడం జరిగిందని బిజెపి దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త కొప్పల రామ్ కుమార్ తెలిపారు. ఈ భూములు టిఎస్ నెంబర్ 1450 లో 4.67 సెంట్లు, టీఎస్ నెంబర్ 1261 లో 0.71 సెంట్లు వున్నట్లు గా ప్రభుత్వ రికార్డులు చూపిస్తున్నాయని, అయితే ఇక్కడ 1955 నుండి కొన్ని కుటుంబాలు నివసిస్తున్నట్లు గా దేవస్తానం రికార్డులు చూపబడుతున్నాయని, స్థానికులకు, దేవాదాయ ధర్మాదాయ శాఖకు మధ్య జరిగిన కోర్టు వాజ్యంలో కూడా ఈ భూములు దేవస్థానం కు చెందినవి అని, వీటిని తక్షణం కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ విజయానంద్ రెడ్డి , బిజెపి రాష్ట్ర ధార్మిక సెల్ కో-కన్వీనర్ కె విజయ శంకర్ ఫణీంద్ర, చీదరాల దుర్గాప్రసాద్ (విశ్వహిందూ పరిషద్), మంత్రి శాలివాహన్, (జిల్లా కార్యదర్శి), డివివి ఎస్ ఎన్ స్వామి, 33 వార్డ్ బిజెపి అధ్యక్షుడు పాల్గొన్నారు.

నేడు ముత్యాలమ్మతల్లి పండగ

విశాలాంధ్ర - పరవాడ: పరవాడలో బ్రాహ్మణి ముత్యాలమ్మతల్లి పండగను గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయం 5గంటల నుంచి అమ్మవారికి దర్శనాలు, ప్రత్యేక పూజలు ప్రారంభం అవుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు గుడి వద్ద భారీ అన్న సమారాధన ఉంటుందన్నారు. సాయంత్రం అమ్మవారి అనుపోత్సవం వైభవంగా జరుగుతుందన్నారు. రాత్రి 7 గంటల నుంచి గ్రామంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు.

తడిసిన మొక్కజొన్న పంట

విశాలాంధ్ర - దేవీపట్నం: అకాల వర్షానికి చేతికొచ్చిన మొక్కజొన్న పంట తడిసి ముద్దవ్వటంతో రైతులు లబో దిబోమంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో ఇందుకూరుపేట, శరభవరం, ఇందుకూరు, రమణయ్య పేట తదితర గ్రామాల్లో రైతులు విరివిగా మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. సోమవారం ఉదయం అకాలంగా కురిసిన వర్షానికి కళ్ళంపై ఉన్న పంట కాస్త వర్షం పాలు అయ్యిందని రైతులు లబోదిబో మంటున్నారు. అసలే గిట్టుబాటు ధర లేక విలవిలాడుతున్న రైతులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా అకాల వర్షం మరింత ఆందోళనకు గురిచేస్తుందని ఇందుకూ రుపేటకు చెందిన కాలచర్ల వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు.

పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శిగా బొలిశెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: టీడీపీ అనకాపల్లి పార్లమెంటు కార్యాలయం కార్యదర్శిగా సీనియర్ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావును నియమించామని అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బొలిశెట్టి శ్రీనివాసరావు పార్టీలో అంకితభావంతో పనిచేసేవారని మున్సిపల్ కౌన్సిలర్‌గా సమస్యలపై అవగాహనతో ముందుకు వెళ్లి అందరూ మన్నలను పొందారని అతని సేవలను పార్టీ గుర్తించి పట్టణ టీడీపీ అధ్యక్షులుగా, జిల్లా ప్రచార కార్యదర్శిగా, పార్టీ పరిశీలకులుగా వివిధ నియోజకవర్గాలకు, జిల్లా పరిశీలకులుగా పనిచేశారని అన్నారు.

5న విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - రంపచోడవరం: 33/11 కె.వి సబ్ స్టేషన్ రంపచోడవరం పరిధిలో గల మరమ్మతుల నిమిత్తం రంపచోడవరం సబ్ స్టేషన్‌కు సంబంధించిన రంపచోడవరం, సిరిగిందలపాడు గ్రామాలకు ఈనెల 5వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఈఈ ఎండి యూసఫ్ తెలిపారు. ఉదయం 8.00 గం. నుండి మద్యాహ్నం 12.00 వరకు సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు.

రమణకు పలువురి పరామర్శ

విశాలాంధ్ర - చింతపల్లి: ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూనబోయిన రమణ త్వరగా కోలుకోవాలని ఆయన మిత్రులు పలువురు ఆకాంక్షిస్తున్నారు. చిన్న వయస్కుడు అయినప్పటికీ పెద్ద మనసు కలిగిన వాడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రమణ చింతపల్లి నుంచి విశాఖపట్నం వెళ్తూ కారు ప్రమాదంలో గాయపడిన విషయం పాఠకులకు తెలిసిందే. గాయపడిన రమణ చికిత్స పొందుతూనే ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ పురస్కారాన్ని అందుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. క్షేమంగా ఇంటికి చేరిన రమణను బంధువులు, మిత్రులతో పాటు పలువురు పరామర్శించారు. ఈ క్రమంలోనే జనసేన నాయకులు కూడా ఆయనను పరామర్శించిన వారిలో ఉన్నారు.

8 నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ నెల 8 నుండి జూన్ నెల 11వ తేదీ వరకు అన్ని గ్రంథాలయాలలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని పౌర గ్రంథాలయ శాఖ తెలిపింది. ఈ వేసవి శిబిరాలలో విద్యార్థులకు కథలను వినిపించుట, పుస్తక పఠనము, పుస్తక సమీక్షలు, చిత్రలేఖనము, థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలను ఉదయం 8 గంటల నుండి 12:00 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

మోదకొండమ్మ జాతరకు సీఎంకి ఆహ్వానం

విశాలాంధ్ర - పాడేరు: గిరిజనుల ఇలవేల్పు, ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాడేరులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహెూత్సవాలకు విచ్చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని పాడేరు మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి బుధవారం ఆహ్వానించారు. ఈనెల 14, 15, 16 తేదీల్లో శ్రీ పాడేరు మోదకొండమ్మ వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించారు. విశాఖపట్నంలోని ఆదోని డేటా సెంటర్ శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సమయంలో జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఆ

కన్నులపండువగా దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: పద్మనాభ రాజుపేట గ్రామంలో పిఎన్ఆర్ పేట, బయ్యవరం ఉభయ గ్రామాల ప్రజల ఆర్థిక సహాయంతో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూ త్సవాన్ని ఆయా గ్రామస్తులు ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు అతి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం నుంచి నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయం వద్ద పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సాయంత్రం ఐదు గంటల నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలాగే నూతనంగా తయారుచేసిన అమ్మవారి పాదాలు, గరగలు, కిరీటం తదితర వస్తువులను ఆయా గ్రామాలకు చెందిన మహిళలు వాటిని రెండు గ్రామాల పుర వీధుల్లో మహిళల కోలాటం నడుమ ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ పేట సర్పంచ్ గొన్న బత్తుల శివలక్ష్మి శివ దంప తులు, బయ్యవరం సర్పంచ్ మొగలపల్లి వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మొగ్గ గోవిందరావు, వైసిపి నేత ఊటకూటి శేఖర్, ఎడ్ల నారాయణరావు, జెర్రిపోతుల వెంకట్ పాల్గొన్నారు.